క్లుప్తంగా

దివ్యాంగుల కోసం వీల్‌చైర్ ఏర్పాటు



మూడో అదనపు జిల్లా జడ్జి కమలాదేవికి వీల్‌చైర్ అందిస్తున్న న్యాయవాది సుబ్బారావు

కాకినాడ లీగల్: కోర్టు కేసులకు వచ్చే దివ్యాంగుల సౌకర్యం కోసం పాలపర్తి సుబ్బారావు ఫౌండేషన్ ద్వారా న్యాయవాది పాలపర్తి సుబ్బారావు వీల్ చైర్ ఇచ్చారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ మూడో అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ పి.కమలాదేవి ఆధ్వర్యంలో వీల్ చైర్ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చారు. న్యాయవాదిగానే కాకుండా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పాలపర్తి సుబ్బారావును ఆమె అభినందించారు.

శిల్పారామంతో కళలకు పెద్దపీట



స్వామినాయుడు, మంజులారెడ్డికి స్వాగతం పలుకుతున్న మోహన్‌తేజ

కాకినాడ రూరల్: శిల్పారామం కళలకు పెద్దపీట వేస్తోందని సీఈఓ స్వామి నాయుడు, చైర్‌పర్సన్ మంజులరెడ్డి అన్నారు. శనివారం కాకినాడ శిల్పారామంకు ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా స్వామినాయుడు, మంజులరెడ్డి శిల్పారామంను సందర్శించారు. సంక్రాంతి నాటికి వాటర్ పార్క్ సందర్శకులకు అందుబాటులో ఉంచాలని, శిల్పారామంకు మరింత అభివృద్ధి, సూచనలు ఇన్‌చార్జి ఏవో సి.మోహన్ తేజకు వివరించారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం సిబ్బంది పాల్గొన్నారు.

కరప మండల అధికారుల ఫోన్ నంబర్లు

ఎంపీడీఓ	9346790319
తహసీల్దార్	9849903908
ఈఓ పీఆర్ ఆర్డీ	9849352293
మండల ఇంజనీరింగ్ అధికారి	8886865417
మండల వ్యవసాయాధికారి	8331056589
ఎంఈఓ-1	8008293994
ఎంఈఓ-2	8919940656
హౌసింగ్ ఏఈఈ	7093930450
ఉపాధిపథకం ఏపీఓ	7093998259
వెలుగు ఏపీఓం	9959989273
ఎలక్ట్రికల్ ఏఈ	9440812638
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ	9603007219
ఇరిగేషన్ ఏఈఈ	9704651826
డ్రెయినేజీశాఖ ఏఈఈ	9963744219
ఆర్‌అండ్‌బి ఏఈఈ	9440818530
కరప పీహెచ్‌సీ డాక్టర్	8096940176
వేళంగి పీహెచ్‌సీ డాక్టర్	9962553545
పశుసంవర్ధకశాఖ ఏడీఏ	9490047668
నడకుదురు వెటర్నరీడాక్టర్	9652547579
వేళంగి వెటర్నరీ డాక్టర్	8332973558
అరట్లకట్ట వెటర్నరీ డాక్టర్	9494671642
ఫిషరీస్ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్	9704512131
ఐసీడీఎస్ సూపర్‌వైజర్	9492600313
కరప ఎస్‌ఐ	9440796557
తాళ్లరేవు ఎక్సైజు సీఐ	9440902407

కాకినాడ అధికారుల ఫోన్ నంబర్లు

మున్సిపల్ అధికారులు	
కమిషనర్	9100945696
అదనపు కమిషనర్	9849907096
డిప్యూటీ కమిషనర్	9949921555
ఏసీపీ	9989743049
ఎంహెచ్‌వో	9949432320
ఎస్‌ఈ	9959988639
మేనేజర్	7093519888
టీపీఆర్వో	9701385284
అకౌంట్ ఆఫీసర్	9849907084
సిటీ మిషన్ మేనేజర్	7901610084
పంచాయతీ అధికారుల ఫోన్ నెంబర్లు	
డివిజనల్ పంచాయతీ అధికారి	9849903188
ఫుడ్ ఇన్‌స్పెక్టర్	9494297564
ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ	9100121109
జిల్లా వ్యవసాయశాఖాధికారి	8331056483
దేవదాయశాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్	9290145126
గృహ నిర్మాణశాఖ డీఈ	7093930577
పశుసంవర్ధకశాఖ జేడీ	9989932835
డీసీసీబీ జీయం	8341208227
జిల్లా సహకారశాఖ అధికారి	9100109168
జీజీహెచ్‌లో ముఖ్యమైన ఫోన్ నంబర్లు	
సూపరింటెండెంట్	98499 03870, 0884 2302001
సీఎస్ ఆర్‌ఎంవో	98499 03871
డీసీఎస్ ఆర్‌ఎంవో	98499 03871
ఆర్‌ఎంవో	0884 2302003
డిప్యూటీ కలెక్టర్, అడ్మినిస్ట్రేటర్	0884 2302002
అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)	98499 03873, 0884 2302004
పోలీస్ అవుట్‌పోస్ట్	83329 57924
అత్యవసర విభాగం	0884 2302021
బ్లడ్ బ్యాంక్	0884 2302009
మెడికల్ రికార్డ్స్ సెక్షన్ (ఎంఆర్‌డీ)	0884 2302018

ఆపరేషన్

- తలనొప్పిగా మారిన ఏబీసీ ఆపరేషన్ల ప్రక్రియ
- పరారీలో ఉన్న కాంట్రాక్టు సంస్థ
- నగరంలో శునకాల స్వైర విహారం
- ఆందోళన చెందుతున్న ప్రజలు

కాకినాడ: శునకాల సంతతిని నియంత్రించేందుకు నిర్వహించే యానిమల్ బర్త్ కంట్రోల్(ఏబీసీ) ఆపరేషన్ల ప్రక్రియకు బ్రేక్ పడింది. ఏబీసీ ఆపరేషన్లు నిర్వహించాల్సిన కాంట్రాక్టు సంస్థ చెప్పా పెట్టకుండా పరార్ అవ్వడంతో నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం తలలు పట్టుకుంది. దీంతో శునకాల నియంత్రణ పని వాయిదా పడింది. అసలే కుక్కల స్వైర విహారానికి గగ్గోలు పెట్టడం, ఈ సంస్థ గల్లంతు కావడం ప్రజలకు మరింత తలనొప్పిగా మారే పరిస్థితి కనిపిస్తోంది. వివరాల్లోకి వెళ్తే ..

హర్యానా సంస్థకు పనులు అప్పగింత

కాకినాడ జగన్నాథపురంలో నగరపాలక సంస్థ ఏబీసీ పర్యవేక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. నగరంలోని శునకాలను సదరు కేంద్రాలకు తీసుకొచ్చి ఏబీసీ ఆపరేషన్లు నిర్వహించడం ద్వారా వీటి సంతతిని అదుపు చేసేందుకు ఎంతో కాలంగా అక్కడ కేంద్రం పనిచేస్తోంది. ఒక్కో శునకానికి ఆపరేషన్ చేసేందుకు నిర్దేశించిన సొమ్ము చెల్లించేవారు. స్నాప్ అనే సంస్థ సదరు ఆపరేషన్లు కొనసాగించేది. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏబీసీ ఆపరేషన్ల నిర్వహణ ప్రక్రియను హర్యానాకు చెందిన ఓ సంస్థకు అప్పగించారు. గత నెల 29వ తేదీన ఏబీసీ ఆపరేషన్లు నిర్వహించేందుకు వీలుగా సదరు కేంద్రాన్ని సంస్థ స్వాధీనం చేసుకుంది. రాజమండ్రి, ఏలూరు సహా ఇతర ప్రాంతాల్లో కూడా ఏబీసీ కేంద్రాలను నిర్వహించే సదరు సంస్థ కాకినాడలో మాత్రం పట్టుమని వారం రోజులు కూడా పనిచేయకుండానే అకస్మాత్తుగా చెప్పాపెట్టకుండా పరారైంది. వెళ్తూ వెళ్తూ.. ఏబీసీ కేంద్రంలోని కొన్ని సాంకేతిక పరమైన పరికరాలతోపాటు గత కాంట్రాక్టర్‌కు సంబంధించిన మరి కొన్ని వస్తువులను కూడా పట్టుకుని వెళ్లిపోయినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పాత సంస్థను పక్కన పెట్టడంతో..

ఇందులో వాస్తవాలు ఎలా ఉన్నా, గతంలో సమర్థవంతంగా పని చేసిన స్నాప్ సంస్థను పక్కనపెట్టి, కొత్త సంస్థకు బాధ్యతలు అప్పగించడంలో కూడా అధికారుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందంటున్నారు. నిర్వహణను చేపట్టే కొత్త సంస్థకు పూర్తి స్థాయిలో అనుమతులు లేకుండానే అనాలోచితంగా కేంద్ర నిర్వహణను అప్పగించడం వల్లే ఈ సమస్య తలెత్తిందంటున్నారు. గత సంస్థను బాధ్యత నుంచి తప్పించడం, కొత్తగా ఏబీసీ చేయాల్సిన సంస్థ చేతులు ఎత్తివేయడంతో ఇప్పుడు ఈ ప్రక్రియను ఎలా కొనసాగించాలో అర్థం కాక ప్రజారోగ్య విభాగం మల్లగుల్లాలు పడుతోంది. అదృశ్యమైన సంస్థ ప్రతినిధులతో మళ్లీ సంప్రదింపులు చేపట్టి, వెనక్కి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అనేక చోట్ల శునకాలు స్వైర విహారం చేస్తూ ప్రజల కంటిపై కునుకులేకుండా చేస్తోన్న పరిస్థితుల్లో తాజాగా ఎదురైన ఈ సమస్య అధికారులకు కూడా తలనొప్పిని తెచ్చి పెట్టింది. ఫలితంగా ఈ పరిస్థితి ఎప్పటికి పరిష్కారమవుతుందో అర్థంకాని పరిస్థితి నెలకొంది.



నగరంలో స్వైర విహారం చేస్తున్న శునకాలు

పీఆర్‌సీ సర్టిఫికెట్ కోసమే..



ఏబీసీ ఆపరేషన్ల నిర్వహణను హర్యానాకు చెందిన ఒక సంస్థకు అప్పగించాం. అయితే ఆ సంస్థకు కేంద్రస్థాయిలో ప్రాజెక్టు రికగ్నైజేషన్ సరిఫికెట్(పీఆర్‌సీ)రావాల్సి ఉంది. ఇందు కోసం సదరు సంస్థ దరఖాస్తు చేసింది. ఈ ప్రక్రియ పూర్తి కావడానికి మరో రెండు మూడు నెలలు పట్టే అవకాశం కనిపిస్తోంది. అన్ని అనుమతులు వచ్చిన వెంటనే అదే సంస్థ ద్వారా ఆపరేషన్లు కొనసాగించేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం.

– డాక్టర్ పృథ్వీచరణ్, ఎంహెచ్‌వో, కాకినాడ

ఘనంగా క్రిస్మస్ వేడుకలు



జిల్లా పాస్టర్ల సంఘం అధ్యక్షుడు దొమ్మేటి శామ్యూల్ సాగర్‌ను సత్కరిస్తున్న రీజనల్ కమిటీ సభ్యులు

కాకినాడ సిటీ: ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు జోసఫ్ బెన్నీ అన్నారు. శనివారం రాత్రి దుమ్ములపేటలో ఇమ్మానుయేలు చర్చి ఆవరణలో జరిగిన కాకినాడ సిటీ రీజనల్ క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. జిల్లా పాస్టర్ల సంఘం అధ్యక్షుడు దొమ్మేటి శామ్యూల్ సాగర్, జోసఫ్ బెన్నీ మాట్లాడుతూ క్రైస్తవులంతా ఒకే మాట మీద ఉండాలని ఎవరికి ఎటువంటి ఇబ్బందికరమైన సంఘటనలు ఉన్నప్పటికీ ఏసుక్రీస్తు ప్రేమతో అందరినీ జయించాలన్నారు. క్రైస్తవులంతా ఎటువంటి బేధం లేకుండా దేవుని రాజ్యాన్ని చాటి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కమిటీ సెక్రటరీ పి.రాజు, రెవరెండ్ శాంతిరాజు, దివాకర్, సీరం ఐజాక్, జాషువా గిరి తదితరులు క్రిస్మస్ సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పాస్టర్ల సంఘం అధ్యక్షుడు దొమ్మేటి శామ్యూల్ సాగర్‌ను రీజనల్ కమిటీ సభ్యులు దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో రీజనల్ సంఘం నాయకులు అబ్రహం, జాకోబ్, విజయకుమార్, పాల్, పి.సాల్మన్‌రాజు, బి.కిరణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నీటి సంఘాల ఎన్నిక ఏకగ్రీవం



ఎన్నికల అధికారులతో పెనుగుదురు సాగునీటి సంఘం కార్యవర్గం



అమ్మిరాజును అధ్యక్షుడిగా ప్రకటిస్తున్న ఎన్నికల అధికారి సుష్మ లావణ్య

కరప: మండల పరిధిలోని 9 సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. వైఎస్సార్ సీపీ నీటిసంఘాల ఎన్నికలు బహిష్కరించడంతో పోటీ లేక కూటమి నాయకులు పదవులను పంచుకుని ఏకగ్రీవమయ్యాయి. మండల పరిధిలో కరప, పెనుగుదురు, వేములవాడ, వేళంగి, యండమూరు, సిరిపురం, పెద్దాపురప్పాడు, అరట్లకట్ట, గొర్రిపూడి నీటిసంఘాలు ఉన్నాయి. ఇరిగేషన్ కొవ్వూరు సెక్షన్ ఏఈఈ నాగిరెడ్డి నాగభవాని, తహసీల్దార్ ఎస్.సత్యనారాయణ పర్యవేక్షణలో ఎన్నికల అధికారులు సాగునీటిసంఘాల ఎన్నికలు నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆయా నీటి సంఘాల టీసీలను ఎన్నుకున్నారు. ఒక్కో నీటిసంఘం నుంచి 12 మంది డైరెక్టర్లు(టీసీలు) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మధ్యాహ్నం ఎన్నికల అధికారుల సమక్షంలో టీసీలు సమావేశమై అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు. పెద్దాపురప్పాడులో 4.30 గంటల వరకు కోరం లేకపోవడంతో ఎన్నిక ఆలస్యమైంది. చివరికి కూటమి నాయకుల మధ్యం ఒప్పందాలు కుదరడంతో అక్కడ కూడా ఎన్నిక పూర్తవ్వడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

పీబీసీ 3 పండూరు నీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవం

కాకినాడ రూరల్: పిఠాపురం బ్రాంచి కెనాల్ (పీబీసీ)-3 పండూరు నీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవమైంది. పండూరులో శనివారం ఉదయం ఎన్నికల అధికారి ఎ.సుష్మలావణ్య నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు నిర్వహించారు. మొత్తం 12 టీసీ మెంబర్లకు గాను పోటీ లేకుండా ఏకగ్రీవమైంది. సభ్యులుగా తల్లిబోయిన శివ లోవరాజు, డేగల లోవరాజు, మాదబోయిన శ్రీనివాస్, వెన్నా నూకరాజు, చింతపల్లి శ్రీనివాసరావు, మోతుపోతు వీర ప్రసాద్, వెన్నా తాతయ్య అనే అయ్యన్న, నాగిరెడ్డి అమ్మిరాజు, నండూరి అమ్మాజీ, గుమ్మెళ్ల వీర బాబు, సిద్దా వీరభద్రరావు, పోసిన వీర వెంకట సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్ష ఎన్నిక నిర్వహించగా పండూరుకు చెందిన నాగిరెడ్డి అమ్మిరాజు పీబీసీ-3 అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా వెన్నా తాతయ్య ఎన్నికయ్యారు. ఎన్నికల ప్రక్రియను తహసీల్దార్ కుమారి పర్యవేక్షించారు.

కరప మండల నీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులు వీరే..

నీటిసంఘం పేరు	అధ్యక్షుడు	ఉపాధ్యక్షుడు
1. పెనుగుదురు	తుమ్మలపల్లి గోవిందరాజులు	యామల వీరేంద్ర
2. కరప	మెర్ల వీరవెంకటప్రభాకరచౌదరి	దూబా సత్తిరాజు
3.వేములవాడ	పుణ్యమంతుల గంగాసత్యనారాయణ	టేకుమూడి తారక్
4. వేళంగి	చుండ్రు వీరవెంకటసుబ్బారావు	ఆచంట గణపతిరావు
5. యండమూరు	కాకర్లపూడి వెంకటసుబ్బరాజు	ఆకుల సూర్యనారాయణ
6. సిరిపురం	నీలపల్లి సత్యనారాయణమూర్తి	మాదవరపు వెంకటేశ్వర
7.పెద్దాపురప్పాడు	బిరుదా శ్రీనివాసరావు	పాలిక శ్రీనివాసరావు
8. అరట్లకట్ట	సింగం సుబ్బారావు	కురికూరి గోపాలకృష్ణ
9. గొర్రిపూడి	జోకా అప్పలరాజు	కొత్తగళ్ల నాగమణి

మైక్రోబయాలజీ విభాగానికి అధునాతన యంత్ర పరికరాలు



బ్యాక్ అలర్ట్, వైటెక్ యంత్రాలను ప్రారంభిస్తున్న డాక్టర్ నరసింహం

కాకినాడక్రైం: కాకినాడ జీజీహెచ్‌లో ఉన్న మైక్రోబయాలజీ విభాగానికి అధునాతన యంత్ర పరికరాలు సమకూరాయి. బ్యాక్అలర్ట్, వైటెక్ పేరుతో పిలిచే ఈ పరికరాలను ఆసుపత్రిలోని మైక్రోబయాలజీ ల్యాబ్‌లో డాక్టర్ ఎన్‌టీఆర్ యూహెచ్ఎస్ వీసీ, ఏపీ డీఎంఈ, ఆర్ఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ డీఎస్‌వీఎల్ నరసింహం, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్యకుమారి సంయుక్తంగా ప్రారంభించారు. మైక్రోబయోలజీ హెచ్‌ఓడీ డాక్టర్ పీవీ ప్రసన్న కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ నరసింహం మాట్లాడుతూ రెండు యంత్ర పరికరాల ద్వారా వైద్య పరీక్షల రిపోర్టు అందించే నిడివి తగ్గనుందని తెలిపారు. డాక్టర్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ రక్తం, మూత్రం, లాలాజల పరీక్షల నివేదికలు రోగికి అందించేందుకు కనీసం మూడు నుంచి నాలుగు రోజుల సమయం పట్టేదని, డాక్టర్ నరసింహం చొరవతో అందుబాటులోకి వచ్చిన ఈ పరికరాల ద్వారా ల్యాబ్ రిపోర్టులు కేవలం ఒకటి, రెండు రోజుల్లో అందించే అవకాశం ఉంటుందన్నారు. పేద రోగుల సంక్షేమ కోసం చొరవ చూపిన డాక్టర్ నరసింహానికి ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ నివేదికలు త్వరితగతిన అందించడమే కాకుండా అత్యంత కచ్చితమైన నిర్ధారణకు ఈ యంత్రాలు ఎంతగానో తోడ్పాడతాయన్నారు. వీటి ద్వారా ధర సుమారు రూ.50 లక్షలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్, అంకాలజీ హెచ్‌ఓడీ డాక్టర్ శ్రీనివాసన్, మైక్రోబయాలజీ వైద్య బృందం, అధికారులు పాల్గొన్నారు.

దేహదానానికి 48 మంది అంగీకారం



రంగరాయ కాలేజీ ప్రిన్సిపాల్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డీఎస్‌వీఎల్ నరసింహానికి అంగీకార పత్రాలను అందజేస్తున్న లయన్స్‌క్లబ్, మైత్రి సభ్యులు

కాకినాడ సిటీ: లయన్స్ క్లబ్ కాకినాడ-మైత్రి సభ్యులు 48 మంది తమ మరణానంతరం తమ దేహాలను రంగరాయ మెడికల్ కాలేజీ అనాటమీ విభాగానికి వైద్య విద్యార్థుల పరిశోధనల నిమత్తం అందజేస్తామని అందుకు సంబంధించి అంగీకార పత్రాలను రంగరాయ కాలేజీ ప్రిన్సిపాల్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డీఎస్వీఎల్ నరసింహానికి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహం మాట్లాడుతూ వైద్య, విద్య పరిశోధనలకు దేహదానం ఎంతో అవసరమని, ప్రతి 25 మంది విద్యార్థులు విద్యనభ్యసించడానికి, పరిశోధనలు చేయడానికి ఒక దేహం అవసరమన్నారు. దేహదానంపై అవగాహన కల్పించుకుని ముందుకు వచ్చిన దాతలు అభినందనీయులన్నారు. ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టిన లయన్స్ క్లబ్ కాకినాడ-మైత్రి సభ్యులకు, బాడీ డొనేషన్ చైర్మన్ డాక్టర్ బాదం బాలకృష్ణకు అభినందనలు తెలిపారు. బాదం బాలకృష్ణ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా మూడు వందల మందికిపైగా ప్రమాణం చేశారని, అందుతో 18 మంది వారి కుటుంబ సభ్యులు మరణించిన వారి దేహాలను ఆర్ఎంసీకి ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.వెంకటలక్ష్మి, కె.మంగతాయారు, పీవీఎల్ మల్లీశ్వరి, సూర్యవాణి, కేఎల్ నరసింహారావు, కె.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ అన్వితకు సత్కారం



అన్వితకు అభినందనలు తెలుపుతున్న వైద్యులు చిత్రంలో అన్విత తల్లిదండ్రులు చక్రపాణి, సరస్వతి

కాకినాడ క్రైం: పీడియాట్రిక్ న్యూరాలజీలో జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన డాక్టర్ ఆర్.అన్వితను కాకినాడకు చెందిన దంత వైద్యుడు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, ఆర్థోపెడీషియన్ డాక్టర్ బొండ సూర్యరావు ఘనంగా సత్కరించారు. కాకినాడ భానుగుడిలోని తల్లిపిల్లల ఆసుపత్రిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అన్విత తల్లిదండ్రులు డాక్టర్ ఆర్ఎస్‌టీ చక్రపాణి, డాక్టర్ సరస్వతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీడియాట్రిక్స్ పీజీ అనంతరం ఎయిమ్స్ నిర్వహించిన పీడియాట్రిక్ న్యూరాలజీ సూపర్ స్పెషాలిటీ పరీక్షలో డాక్టర్ అన్విత జాతీయ స్థాయిలో ఫస్ట్ ర్యాంకు సాధించారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ సూర్యారావు మాట్లాడుతూ మొబైల్ ఫోన్లకు బానిక కాకుంటే అద్భుతాలు చేయవచ్చని డాక్టర్ అన్విత నిరూపించారన్నారు. ఆమె ఆదర్శంతో యువత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా చదవాలని తెలిపారు. ఈ సందర్భంగా అన్విత మాట్లాడుతూ తన గురువులు, తల్లిదండ్రుల సహకారంతో ఉత్తమ ర్యాంకు సాధించగలిగానని అన్నారు. డాక్టర్ చిట్ల కిరణ్, డాక్టర్ భాస్కర్ సహా పలువురు ప్రముఖ వైద్యులు డాక్టర్ అన్వితను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

ఫ్రీగా నూడిల్స్, ఫ్రైడ్ రైస్ ఇవ్వాలని గొడవ

- వ్యక్తి హత్యకు ఇదే కారణం
- హత్య కేసులో ముగ్గురు ముద్దాయిల అరెస్టు



హత్య కేసు వివరాలు వెల్లడిస్తున్న సీఐ నాగదుర్గారావు

కాకినాడ క్రైం: ఈ నెల 2వ తేదీన కాకినాడ వార్ఫ్ రోడ్‌లో ఉన్న సెంట్రల్ డ్రగ్ స్టోర్ సమీపంలో జరిగిన బాసి దానయ్య అనే వ్యక్తి హత్య కేసును పోలీసులు ఛేదించారు. తొలుత అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి తర్వాత హత్య కేసుగా మార్పు చేశారు. హత్యకు సంబంధించిన వివరాలను కాకినాడ వన్ టౌన్ సీఐ నాగదుర్గారావు వెల్లడించారు. మద్యం మత్తులో దానయ్య ఈస్ట్ స్ట్రీట్‌లో ఉన్న కృపా ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌కు వెళ్లి ఫ్రీగా నూడిల్స్, ఫ్రైడ్‌రైస్ ఇవ్వాలని గొడవ చేసేవాడు. ఇది అతడికి ఓ నిత్యకృత్యంగా మారింది. అతడి వ్యవహార శైలితో వినియోగదారులు ఇబ్బంది పడేవారు. ఈ నేపథ్యంలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నిర్వాహకులు పూడి మణికంఠ, చందాడి నాగబాబు, కర్రి సంతోష్‌ల ఇళ్లకు వెళ్లి మరీ గొడవ పడేవాడు. దీంతో విసుగు చెందిన ఈ ముగ్గురు ఈ నెల ఒకటో తేదీన అర్ధరాత్రి దాలయ్యను అతడి నివాసానికి సమీపంలో ఇనుపరాడ్లతో కొట్టి హతమార్చారు. ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్టు తెలిపారు. వారికి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించిందన్నారు.

కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరే రైళ్లు

ట్రైన్ నం.	స్టేషన్	గమ్య స్థానం	వెళ్లే సమయం	వచ్చే సమయం
17258	కాకినాడ పోర్టు	విజయవాడ (డైలీ మెము)	04.20	23.03
17267	కాకినాడ పోర్టు	విశాఖపట్నం (డైలీ మెము)	04.45	21.28
12755	కాకినాడ పోర్టు	భావనగర్ (భావనగర్)గురు	05.50	16.48
17206	కాకినాడ పోర్టు	సాయినగర్ (షిర్డీ) సోమ, బుధ, శని	06.10	18.55
17221	కాకినాడ పోర్టు	లోకమాన్య తిలక్ (ఎల్‌టీటీ) బుధ, శని	09.10	13.43
17655	కాకినాడ పోర్టు	పుదుచ్చేరి (సర్కార్) ఆది, బుధ, గురు	14.40	09.10
17644	కాకినాడ టౌన్	చెంగల్‌పట్టు (సర్కార్) సోమ, మంగళ, శుక్ర, శని	14.40	09.10
17250	కాకినాడ టౌన్	తిరుపతి డైలీ	15.15	11.45
17210	కాకినాడ టౌన్	బెంగళూరు (శేషాద్రి) డైలీ	17.25	06.45
12737	కాకినాడ పోర్టు	లింగంపల్లి (గౌతమి) డైలీ	19.20	06.58
07445	కాకినాడ టౌన్	లింగంపల్లి (స్పెషల్)సోమ బుధ, శుక్ర	20.10	07.10

వైభవంగా దత్తాత్రేయస్వామి తెప్పోత్సవం

- స్వామివారికి విశేష పూజలు
- పిఠాపురంలో మార్మోగిన దత్తనామం



పిఠాపురంలో దత్త స్వాముల గ్రామోత్సవం

పిఠాపురం: దత్తాత్రేయుని జన్మస్థలంగా పేరొందిన పిఠాపురం శనివారం దత్తనామంతో మార్మోగింది. పట్టణంలో దత్త జయంతోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా స్థానిక పాదగయక్షేత్రంలో వెలసిన దత్తాత్రేయస్వామి వారికి శనివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. వేలాది మంది దత్త స్వాములు, అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం పాదగయ పుష్కరిణిలో స్వామివారి తెప్పోత్సవం కనుల పండువగా నిర్వహించగా వందలాది మంది భక్తులు తిలకించి తరించారు.

శ్రీపాదశ్రీవల్లభ మహాసంస్థానంలో..

స్థానిక శ్రీపాదశ్రీవల్లభ మహాసంస్థానంలో స్వామి వారికి పూలంగి సేవ, బిల్వార్చన, పూర్ణాహుతి నిర్వహించారు. శ్రీపాదశ్రీవల్లభ మహా సంస్థానంతో పాటు అనఘాదత్త క్షేత్రం, శ్రీగోపాల్‌బాబా ఆశ్రమం వంటి పుణ్య క్షేత్రాల్లో దత్త జయంతి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దత్త దీక్షలు చేపట్టిన స్వాములు పిఠాపురం పట్టణంలో గ్రామోత్సవం నిర్వహించారు. స్వామి వారికి ఇరుముడులు సమర్పించి దీక్షలు విరమించారు.

నేడు దత్త జయంతి వేడుకలు

సామర్లకోట: దత్తాత్రేయ స్వామి ఆలయాల్లో ఆదివారం దత్త జయంతి నిర్వహించడానికి జోరుగా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగా స్థానిక పంచారామ క్షేత్రంలోని ఉప ఆలయమైన దత్తాత్రేయ స్వామి ఆలయంలో ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, పూజలు నిర్వహించనున్నట్టు శనివారం ఈఓ భళ్ల నీలకంఠం తెలిపారు. పూజలు అనంతరం స్వామి వారికి పట్టు వస్త్రాల అలంకరణ, భక్తులకు ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. అదేవిధంగా స్థానిక ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ఉన్న దత్తాత్రేయస్వామి ఆలయంలోను, స్టేషన్ సెంటర్‌లోని షిర్డి సాయిబాబా ఆలయంలో ఉన్న దత్తాత్రేయ స్వామి ఆలయంలో స్వామికి అభిషేకాలు, హోమాలు జరుగుతాయని ఆలయ కమిటీ నాయకులు తెలిపారు. ఈ మేరకు స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తుల కోసం క్యూలైన్లు ఏర్పాటు చేశారు.



విశేష అలంకారంలో శ్రీపాద శ్రీవల్లభ స్వామివారు



సామర్లకోట పంచారామ క్షేత్రంలోని దత్తాత్రేయస్వామి